విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 12, నవంబర్ 2023

అనంత కరువు రైతులను ఆదుకోని ప్రభుత్వాలు

తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి

సీపీఐ, ఏపిరైతు సంఘం నాయకులు

విశాలాంధ్ర-ఆత్మకూరు : మండల కేంద్రంలో ఏపిరైతు సంఘం నూతన మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపిరైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.మల్లికార్జున, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి చిన్నప్ప యాదవ్, రాప్తాడు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పి.రామక్రిష్ణ పాల్గొని మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 31 మండలాల్లో కరువుతో రైతన్నలు విలవిలలాడుతుంటే పాలకులు గానీ అధికారులు గానీ గ్రామాల్లో రైతులతో కలిసి మేమున్నామని ధైర్యం చెప్పలేకపోతున్నారనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం కరువు మండలాలుగా ప్రకటించి కంటి తుడుపు తప్ప ఇంతవరకు ఎటువంటి కరువు సహాయక చర్యలు చేపట్టలేదని, రైతులని ఆదుకోకపోతే అదే రైతులు ఆగ్రహానికి గురిగాక తప్పదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఖరీఫ్ కాలం ముగిసి రెండునెలలు అవుతున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదన్నారు. జిల్లా అంతటా కరువు వుంటే కేవలం 28 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. ఇలాంటి విపత్కర పరిస్థితులలో ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు తీవ్ర దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి వెంటనే ఆహార పంటలకు ఎకరాకు రూ.25 వేలు, అగ్రికల్చర్ పంటలకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం, హార్టికల్చర్ పంటలకు ఎకరాకు లక్ష రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, రైతుల అన్ని రకాల రుణాలను రద్దు చేయాలని, కరువు సహాయక చర్యలు చేపట్టి గ్రామాలలో ఉపాధి పనులు కల్పించాలని సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 8,9,10 తేదీల్లో గ్రామ సచివాలయాల ముందు,ధర్నాలు నిర్వహించామని, 14-15 తేదీలలో తహశీల్దార్ కార్యాలయాల ముందు తలపెట్టిన ధర్నాలకు అధిక సంఖ్యలో హాజరై జయ ప్రదం చేయాలని కోరారు. నష్టపోయిన పంటలకు పంటల వారీగా నష్టపరిహారం ఇవ్వాలని, పంటలు వేయని వారికి ఎకరాకు 15 వేలు నష్టపరిహారం ఇవ్వాలని, రైతుల అన్ని రకాల పంట రుణాలను రద్దు చేయాలని, వెంటనే ఉపాధి హామీ పనులు కల్పించాలని, విద్యుత్ కోతలను వెంటనే ఎత్తివేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ ఆత్మకూరు మండల కార్యదర్శి నీళ్ళపాలు రామక్రిష్ణ, రైతు సంఘం నియోజకవర్గకార్యదర్శి చలపతి, సీపీఐ మండల సహాయ కార్య దర్శి బండారుశివా, రామాంజినేయిలు, మహిళా సమైక్య మండల నాయకురాలు సరస్వతి, నల్లమ్మ, బొమ్మక్క, ముత్యాలప్ప, గోపాల్ నాయక్, నాగరాజు నాయక్, ఓబులేసు, రాముడు, చౌడప్ప, ఈశ్వరయ్య, గోవిందు, దిలీప్, నారాయణస్వామి, సర్దాని పాల్గొన్నారు.

ఫోక్సో కేసులో విజయం సాధించడం అభినందనీయం

- నిందితుడికి జీవితఖైదు ..
- ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఫోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదుపడేలా నిర్విరామ కృషి చేయడం అభినందనీయమని ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారం కేసు నేపథ్యంలో నిన్నటి రోజున అనంతపురం ఫోక్సో కోర్టు జడ్జి రాజ్యలక్ష్మి గుత్తి మండలం జక్కలచెరువు గ్రామానికి చెందిన రాముల చరణ్ రాజుకు జీవితఖైదు... రూ.5 వేల జరిమాన, బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని తీర్పు వెల్లడించిన విషయం తెలిసిందే. సదరు కేసులో జీవిత ఖైదు పడేందుకు స్పెషల్ పిపి నాగరాజు బాబు, గుత్తి కోర్టు కానిస్టేబుల్ రామకృష్ణలు తీవ్ర కృషిచేయడాన్ని గుర్తించి ఎస్పీ అన్బురాజన్ ఈరోజు తన ఛేంబర్లో సన్మానిం చారు. ఈకార్యక్రమంలో డీసీఆర్బీ సి.ఐ విశ్వనాథచౌదరి, లీగల్ అడ్వయిజర్ విష్ణువర్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పోటీలు

విశాలాంధ్ర-ఉరవకొండ: విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి నిస్వార్థ ఫౌండేషన్ అనేక పోటీ పరీక్షలను నిర్వహించి ప్రోత్సహిస్తున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షులు వెంకట్ తెలిపారు. శనివారం ఉరవకొండలో ప్రభుత్వ హైస్కూల్లో బాలోత్సవం 2023 మూడవ భాగంలో భాగంగా 3 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నాలుగు ఈవెంట్స్ లో గానం, నృత్యం, నాటక, మెమొరీ టెస్ట్ ప్రతిభా పరీక్షలు నిర్వహించామని దాదాపు 300 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని ఇందులో 36 మంది అత్యంత ప్రతిభ కలిగిన వారిగా గుర్తించామని. వీరికి ఈనెల 14వ తేదీన బాలల దినోత్సవం రోజు బహుమతులను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ కృష్ణారెడ్డి, లయన్స్ క్లబ్ ఉరవకొండ కార్యదర్శి సురేంద్ర, గీత ప్రచారకు దివాకర్, శైలజ జ్యోతి,మంజుల పరీక్షలను పర్యవేక్షించారు.

మనందరి భవిష్యత్తుకు బాబు ష్యూరిటీ

విశాలాంధ్ర-కనేకల్ : మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని శనివారం మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఆదేశాలమేరకు రైస్ మిల్ ఆనంద్ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ సహకారంతో యూనిట్ ఇంచార్జ్ చాంద్ బాషా, రమేష్, ముజ్జు, కోరి శేఖర బూత్ నెంబర్124లో నిర్వహించారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఇటీవల ప్రకటించిన మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రధానంగా రోడ్లు, తాగునీరు, ఇళ్ల నిర్మాణం, మహాశక్తి తదితర అంశాల గురించి కాలనీల ప్రజలు దృష్టికి తీసుకొచ్చారు.టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలన్నీ తొలి ఆరు నెలల్లోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

గ్రంథాలయాలతో విజ్ఞాన సముపార్జన

విశాలాంధ్ర-రాప్తాడు : గ్రంథాలయాలతో విజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చని లైబ్రేరియన్ వీరనారాయణరెడ్డి తెలిపారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం కన్వీనర్ శేఖర్ యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, వైస్ ఎంపీపీ, ఇతర నాయకులతో కలిసి పోస్టర్లను విడుదల చేశారు. వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయాలపై అవగాహన కల్పించడం, పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ నెల 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నామన్నారు. ఈనెల 14న వారోత్సవాలు ప్రారంభం, ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ, 15న పుస్తక ప్రదర్శన, పఠనం, మత్తు పదార్థాల నివారణపై అవగాహన, 16న గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేసిన వారి చరిత్ర తెలియజేయడం, 17న కవి సమ్మేళనం, రచయితల పరిచయం, 18న చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్, ఇండోర్ క్రీడలు, 19న దిశ యాప్ వినియోగం, మహిళాభివృద్ధిపై అవగాహన సదస్సులు, 20న డిజిటల్ గ్రంథాలయాలు, నచ్చిన పుస్తకం చదవడం, ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పెన్నా నది పారివాహక ప్రాంతంలోని నందలపాడు, శ్రీనివాసపురం, పాత బస్టాండ్ వద్ద ఉన్న కొత్త బ్రిడ్జి, సిపిఐ కాలనీ తదితర ప్రాంతాల నుండి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ శనివారం పట్టణ సీఐ హమీద్ ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లవారుజామున నుంచి అక్రమంగా ఇసుకాసురులు ఇసుకను తరలిస్తున్నారని, ఇసుక ట్రాక్టర్లు వచ్చే స్పీడ్‌కు ఉదయం పూట విద్యార్థులు, వృద్ధులు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. గతంలో అక్రమ ఇసుక ట్రాక్టర్లు ఢీకొని చిన్నపిల్లలు మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇసుక అక్రమ దందాను అరికట్టి పట్టణ ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. లేనిపక్షంలో సిపిఐ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు. ఏఐటియుసి నాయకులు ఉమా గౌడ్, శ్రీనివాసులు యాదవ్, వెంకటరమణ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నాగేంద్ర, రత్నమయ్య, నాయక్, అబ్రహం పాల్గొన్నారు.

సెలవు రోజు తరగతులపై ఆందోళన

విశాలాంధ్ర-ఉరవకొండ: మండల కేంద్రంలోని వివేకానంద మహేశ్వరి ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు రెండో శనివారం సెలవు ఉన్నప్పటికీ తరగతులు నిర్వహిస్తుండడంతో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు పాఠశాలకు చేరుకుని తరగతులను బంద్ చేయించారు. విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు హారన్ రషీద్ మాట్లాడుతూ సెలవురోజు కూడా ఉదయం 8:00 నుంచి తరగతులు నిర్వహిస్తున్న ఈ రెండు పాఠశాలల యాజమాన్యంపై విద్యాశాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు సుధీర్, లోకేష్ పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

- ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: దేశానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు మరువలేనివని ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ కొనియాడారు. దివంగత మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకుని జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాల్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడిగా, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయభాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఎ.హనుమంతు, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్ పాల్గొన్నారు.

విద్యాసంస్కరణల ఆద్యుడు ..

- మాజీ ఎమ్మెల్యే వి.ప్రభాకర్ చౌదరి

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: సమాజంలో విద్యా సంస్కరణలకు ఆద్యుడు, తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి అన్నారు. శనివారం అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో తొలి విద్యా శాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభాకర్ చౌదరి.. అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశంలో సమూల మార్పులు తీసుకువచ్చారని ఆ సంస్కరణలే నేడు కూడా అమలవుతున్నాయన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్పీ షేక్షావలి, దేవళ్ల మురళి, జేయం భాష, రఫీక్ అహమ్మద్, ఎస్ఎం భాష, పోత్తుల లక్ష్మీ నరసింహులు, సుధాకర్ యాదవ్, గోపాల్ గౌడ్, ముత్యాలు, పరంధామ, సాధిక్ ఇమ్రాన్, కలందర్, మాజీ కోఆప్షన్ మెంబర్ షరీనా పాల్గొన్నారు.

యువతకు మార్గ నిర్దేశకుడు ..

విశాలాంధ్ర - జె ఎన్ టి యుఏ: దేశ విద్యా ప్రగతికి, నిబద్ధత నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ ను యువతకు మార్గ నిర్దేశం చేసుకోవాలని రెక్టార్ ఆచార్య యం.విజయ కుమార్,రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ పేర్కొన్నారు. శనివారం జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిపాలన భవనం లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని,భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసాడు. దేశరక్షణ, దేశ సమాఖ్యత, ప్రతి పౌరుడి భాధ్యత అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఓటిపిఆర్ఐ డైరెక్టర్ ఆచార్య బి. దుర్గా ప్రసాద్, ఆచార్య జి.వి. సుబ్బారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ, ఆచార్య యం.యల్.యస్. దేవకుమార్, డాక్టర్ డి.విష్ణువర్ధన్, పిఆర్ ఓ యం.రామశేఖరరెడ్డి, సెక్యూరిటీ హెడ్ వెంకటేష్, జి.యస్.పి. ఆచారి, రాజేష్, సాయి, మనీష్ పాల్గొన్నారు.

మౌలానా ఆజాద్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-ఉరవకొండ: దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశానికి చేసిన సేవలు మరువలేనివని ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఆశ్రఫ్ అలీ, త్రిబుల్ ఈ శాఖధిపతి వై సురేష్ బాబు పేర్కొన్నారు. శనివారం మౌలానా ఆజాద్ జయంతిని పురస్కరించుకుని కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆజాద్ స్ఫూర్తితో దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దేశంలో అందరికీ ఉచిత విద్యతో పాటు అనేక విద్యా సంస్కరణలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది ఆలీ హసన్ హుస్సేన్, దివ్య,సుధాకర్ గోపాలరాజు పాల్గొన్నారు.

విజన్ హైస్కూల్లో ..

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని విజన్ హై స్కూల్‌లో దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ ఆజాద్ 1888 నవంబర్ 11న జన్మించి స్వీయ విద్యాభ్యాసం చేశారని,అనంతరం అల్ హిలాల్ పత్రికను స్థాపించి ఎంతోమందిని స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనేలా ప్రేరణ కల్పించే కథనాలు రాశారని, ఆయన రచనలకు భయపడిన బ్రిటిష్ ప్రభుత్వం ఆ పత్రికను కలకత్తా నుండి బహిష్కరించారని, అలాగే ఆయన హిందూ ముస్లింల ఐక్యత కోసం చాలా పాటుపడ్డారని,స్వాతంత్రం వచ్చిన తర్వాత ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా ఎన్నికైన తర్వాత, భారత విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి అనేక కళాశాలలు, విశ్వవిద్యాలయాలు స్థాపించి ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత ఉన్నత విద్యను అందించడంలో విశేష కృషి చేశారని కొనియాడారు.

మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని పాత ఈద్గా షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విగ్రహం వద్ద శనివారం ఫయాజ్ భాషా సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు, వైసిపి నాయకుడు ఫయాజ్ భాష మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్, భారతదేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు. దేశంలో అందరికీ ఉచిత విద్యతో పాటు అనేక విద్యా సంస్కరణలను ఆయన ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వక్ బోర్డ్ అధ్యక్షుడు షాషావలి ఉపాధ్యక్షుడు మహబూబ్ భాష కమిటీ సభ్యులు ఆరిఫ్ భాష, సుల్తాన్ మోదీ, హయ్యద్ భాషా ఖాద్రి, దాదాభాష ఖాద్రి, ఇషాక్, అబ్దుల్, రెహమాన్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు జేఎన్‌టీయూ పరిశీలన

క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో శనివారం ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందు కోసం తరగతి గదులను జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పరిశీలించారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్, రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు జేఎన్టీయూని పరిశీలించడం జరిగింది. జేఎన్టీయూలో గదులు, సౌకర్యాలు ఎలా ఉన్నాయి అనేది జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల సిబ్బంది సక్రమం గా పనిచేయాలని కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రి దేవి, ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, తహసీల్దార్లు బాలకిషన్, హరికుమార్, విశ్వనాథ్, విజయలక్ష్మి, సర్వేయం పాల్గొన్నారు.

ప్రజా రక్షణ బేరి పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-ఉరవకొండ: ఈనెల 15వ తేదీన విజయవాడలో జరిగే ప్రజా రక్షణ భేరి బహిరంగ సభకు కార్మిక, కర్షకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ ఉరవకొండ మండల కార్యదర్శి మధుసూదన్ నాయుడు, రంగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఉరవకొండలో బహిరంగ సభకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని అభివృద్ధి కోసం ప్రజా రక్షణభేరి బహిరంగ సభ నిర్వహించనున్నట్లున చెప్పారు. విడిపోయిన ఆంధ్ర రాష్ట్రానికి ప్రధానంగా ప్రత్యేక హెూదా, విభజన హామీలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధుల కేటాయింపు, అమరావతి, రాజధాని, కడప స్టీల్‌ప్లాంట్, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల నిధులు కేటాయింపు రాబట్టడంలో రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు వైఫల్యం చెందడమే కాకుండా నరేంద్ర మోడీకి సరెండర్ అయిపోయారని ఆరోపించారు.

ఇద్దరిపై పి.డి యాక్టు..

కడప సెంట్రల్ జైలుకు తరలింపు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లాలో తరుచూ నేరాలకు అలవాటు పడటం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఇద్దరిపై పి.డి యాక్టు ప్రయోగించారు. వీరిని కడప సెంట్రల్ జైలుకు తరలించారు. నేర ప్రవృత్తి తరుచూ కొనసాగిస్తున్నా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నా చట్టం చూస్తూ ఊరుకోదని... గట్టిగా పని చేస్తుందని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. అనంతపురము జిల్లా కలెక్టర్ గౌతమి ఉత్తర్వులు...జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాలు... జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్పల ఆధ్వర్యంలో కరుడు కట్టిన నేర చరిత్ర కలిగిన ఇద్దరు నిందితులపై పి.డి.ఆక్ట్- 1986 ప్రయోగం చేశారు. జిల్లాలో ఎవరైనా ఇలాంటి నేరాలకు పాల్పడేతే ఉపేక్షించేది లేదని... వారి మీద కూడా పి.డి. ఆక్ట్ ప్రయోగిస్తామని జిల్లా ఎస్.పి. శ్రీ. కె.కె.ఎన్. అన్బురాజన్ హెచ్చరించారు.

ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి

• ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు వినతి

విశాలాంధ్ర-ఉరవకొండ : విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి సహకరించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపియూఎస్) అనంతపురం జిల్లా నాయకులు ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని శనివారం ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌ను ఆయన స్వగృహంలో కలిసి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిపిఎస్ విధానం అమలుకు జీవో నెంబర్ 116ను తీసుకొచ్చిందని ఈ జీవోను వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జాతీయ విద్యా విధానం 2020 పేరుతో 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ జీవోను తక్షణమే రద్దు చేయించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు రావలసిన ప్రావిడెంటు ఫండ్, ఇతర ఆర్థిక బకాయిలను అక్టోబర్ 35 లోపు చెల్లిస్తామని మంత్రివర్గ ఉప సంఘంలో ఉన్నతాధికారులు హామీ ఇచ్చారని వాటిని అమలు చేయాలని కోరారు.

రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు మాజీ సీఎం చంద్రబాబే ష్యూరిటీ

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: ఏపీకి చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు సాధ్యమని అర్బన్ టిడిపి శ్రేణులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు నగరంలోని 44,49,58,33, 26,12,5, డివిజన్లతోపాటు పాటు నారాయణపురం పంచాయతీలో శనివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేపట్టబోయే పథకాల గురించి ప్రజలకు వివరించి... ష్యూరిటీ బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి స్వప్న, రాష్ట్ర క్రిస్టియన్ సంఘ అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, తెలుగు యువత నాయకులు బంగి నాగ మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో దేవళ్ల మురళి, రామాంజనేయులు, వన్నూరు, వెంకటకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, బాబావలి, విజయకుమార్, రఘునాయకల్, పవన్ కుమార్, ముబారక్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 12, నవంబర్ 2023

మోడీ వలన మాదిగలకు ఒరిగేదేమిటి?

మాదిగల ఓట్లు దండుకోవడం కోసమే మాదిగ సభ పెట్టారు..

మాదిగ దండోరా రిజర్వేషన్ పోరాట సమితి ఏపీ.రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య

విశాలాంధ్ర-పుట్టపర్తి : తెలంగాణలోని మాదిగల ఓట్లను దండుకొని, రాజకీయ లబ్ధిపొందడం కోసమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రయత్నిస్తున్నారని మాదిగ దండోరా రిజర్వేషన్ పోరాట సమితి ఏపీ.రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య ఆరోపించారు. ఇప్పటివరకు ప్రధాని నరేంద్ర మోడీ వల్ల మాదిగలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. శనివారం పుట్టపర్తిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మూడు దశాబ్దాలకుపైగా మాదిగలు.. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం రాజీలేని పోరాటం సాగిస్తున్నారన్నారు. ప్రతి రాజకీయ పార్టీ మాదిగల ఓట్లను దండుకోవడం అధికారంలోకి రావడం అధికారం చేపట్టిన అనంతరం మొండిచేయి చూపడం రివాజుగా మారిందన్నారు. గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కానీ, ప్రస్తుతం 9 ఏళ్ళుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గానీ ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన ప్రయత్నాలు ఏమీలేవన్నారు. వాస్తవానికి తెలంగాణలో, ఏపీలో గానీ బీజేపీకి ఏమాత్రం బలం లేదన్న విషయం అందరికీ తెలిసిందే. తెలంగాణలో మాదిగల ఓట్లతో కొన్ని సీట్లు అయినా సాధించి బీజేపీ తన ఉనికిని కాపాడుకోవడం కోసం మాదిగలతో సభ నిర్వహించిందని వీరయ్య ఎద్దేవా చేశారు.ముఖ్యంగా ప్రధాని నరేంద్రమోడీ తన సామాజిక వర్గానికి ప్రయోజనం చేకూర్చే విధంగా ఓబిసి రిజర్వే షన్లు పెట్టి, ఇతర సామాజిక వర్గాల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించడం శోచనీయం అన్నారు. ఇది ఇలా ఉండగా ఎస్సీ ఎస్టీలు బీసీలకు తెల్ల రేషన్ కార్డు గల వారికి 400 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ మహిళలకు పెన్షన్ నిర్ణయిత వయస్సు తగ్గించి నెలకు 6000 వరకు పంపిణీ చేయాలన్నారు. తెల్ల రేషన్ కార్డు గల లబ్ధిదారులకు కన్నతల్లి పథకం కింద బాలికల వివాహం కోసం రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందివ్వాలని కోరారు.

దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడండి

- సంక్షేమ, అభివృద్ధి పాలన రావాలి - మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి:

రాష్ట్రంలో దుర్మార్గపు పాలన పోయి సంక్షేమ, అభివృద్ధి పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో 3వ రోజు బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ ప్రకటించిన ఆరు పథకాల్లో ఏ పథకానికి అర్హులన్నది వివరించారు. అలాగే ప్రస్తుతం ప్రభుత్వంలో ఏఏ పథకాలు వస్తున్నాయి.. రాకపోతే.. ఎందుకు రాలేదన్నది ఆరా తీశారు. చాలా చోట్ల అన్ని అర్హతలు ఉన్నా.. ఏదో ఒక కారణం చూపుతూ పథకాలు ఇవ్వడం లేదని సునీత దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్ర బాబు అన్ని ఆలోచించి ఆరు అద్భుతమైన పథకాలు మ్యానిఫెస్టోలో పెట్టారని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ పథకాలు అందుతాయన్నారు. ప్రజలకు మంచి చేయాల్సిన ఈ ప్రభుత్వం.. ప్రతిపక్షాలపై కక్ష సాధింపులకు పరిమితమైందన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో ఎలాంటి అభివృద్ధి జరగకపోగా.. ఉన్నది కాస్త పోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఇలాంటి అన్ని అంశాలను ప్రజలు గమనించాలన్నారు. ఈ సందర్భంగా చెన్నేకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన బన్యాల సూరి, హరి, లత, మాడెం ఓబిరెడ్డి, ఓబుగారి ఆంజనేయులు, మాడెం సరోజమ్మ, మాడెం శ్రీనివాస రెడ్డి తదితరులు స్థానిక తెదేపా మండల నాయకుల ఆధ్వర్యంలో, పరిటాల సునీత సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సినీ నటుడు చంద్రమోహన్ మృతి కళా ప్రపంచానికి తీరనిలోటు

కళాజ్యోతి కార్యవర్గం సభ్యులు

విశాలాంధ్ర- ధర్మవరం: సినీ నటుడు చంద్రమోహన్ శనివారం మధ్యాహ్నం మృతి పట్ల కళాజ్యోతి కార్యవర్గం గౌరవ అధ్యక్షులు వెంకటనారాయణ, అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి బి.రామకృష్ణతో పాటు కార్యవర్గ సభ్యులు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు చంద్రమోహన్ ఆత్మకు శాంతి కలగాలని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సినీ నటుడు చంద్రమోహన్ మృతి సినిమా రంగానికి తీరని లోటు అని తెలిపారు. చంద్రమోహన్ సినిమా రంగంలో దాదాపు 600 చిత్రాలను నటించి అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. రంగులరాట్నం అనే చిత్రంతో వారు అభిమానులకు పరిచయమయ్యారు. ఆయన గత కొన్ని రోజులుగా గుండె సంబంధిత సమస్యలతో హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం నిజంగా బాధాకరం. సమాజానికి మంచి సినిమాలను ప్రదర్శించి, ఎన్నో అవార్డులు, బిరుదులు అందుకున్న మహనీయుడు అని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు జే.వేణుగోపాల్, పి.వేణుగోపాల్ ఎస్.రామకృష్ణ, రమేష్‌బాబు, సుంద"రేషన్, పెద్దారెడ్డి, రాంప్రసాద్, మోహన్‌దాస్, మధుసూదన్ పాల్గొన్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని విజయలక్ష్మి ఆయుర్వేద ఫిజియోథెరపీ క్లినిక్‌లో శనివారం శీబా రామలింగయ్య ఆధ్వర్యంలో ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ధన్వంతరి విగ్రహానికి పూలువేసి, ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆయుర్వేద వైద్యులు డాక్టర్ సీబా నగేష్ గుప్తా, డాక్టర్ సీబా సంగీత, డాక్టర్ సీబాసుష్మిత మాట్లాడుతూ పూర్వీకుల నుండి నేటి వరకు వైద్యో నారాయణో హరి అని అన్నారని, వైద్యుడు సాక్షాత్తు నారాయణ స్వరూపము (దేవుడు తో సమానం) అని అర్థం అని తెలిపారు. నారాయణుడే వైద్యుడిగా ఉద్భవించిన అవతారం ఈ ధన్వంతరి అవతారమని తెలిపారు. ఆది వైద్యుడు ఆరోగ్య ప్రదాత, ధన్వంతరిని శనివారం రోజున స్మరించిన, పూజించిన, హోమం చేసిన, జపం చేసిన సర్వరోగాలు నశించి, సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని తెలిపారు. కార్యక్రమంలో శీబా వెంకట్, శీబా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు..

విశ్వ భారతి పాఠశాల కరస్పాండెంట్ రిజ్వాన్ భాషా

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో కరెస్పాండెంట్ రిజ్వాన్ భాషా ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు ఘనంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మౌలానా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం రిజ్వాన్ భాషా, ప్రధానోపాధ్యాయుడు రమణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చాక మన దేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ పనిచేశారని దేశంలో విద్యాభివృద్ధికి కృషి చేయడానికి తన బాధ్యతలని కూడా సమర్థవంతంగా నిర్వహించిన మహనీయుడని వారు తెలిపారు. అంతేకాకుండా భారతదేశానికి

మొదటి ఉపరాష్ట్రపతిగా కూడా సేవలందించి, విద్యాభివృద్ధికి భారత జాతికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా, జాతీయ విద్యా దినోత్సవాన్ని 2008 నుంచి కేంద్ర ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థి యువతి యువకులు ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా విద్య,జాతీయ అభివృద్ధికి సంస్థల బలోపేతానికి ఆయన చేసిన సేవలను అందరూ స్మరించుకోవాలి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఏఓ .కరీముల్లా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పెనుగొండ ఎమ్మెల్యే ఘన నివాళులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ఎమ్మెల్యే కార్యాలయం నందు శనివారం ఎమ్మెల్యే శంకర్ నారాయణ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు,భారతదేశ తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి ఆయన జయంతిని దేశం మొత్తం జాతీయవిద్యాదినంగా,మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా జరుపుకొంటున్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు వచ్చేవరకు పోరాటం

విశాలాంధ్ర-చిలమత్తూరు : పేదలకు కోడూరు సర్వేనెంబర్ 805-6, 805-7 జగనన్న లేఅవుట్‌లో ఇంటి పట్టాలు ఇచ్చేంత వరుకు పోరాటం కొనసాగుతుందని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెదన్న అన్నారు. శనివారం పేదల గుడిసెలను సందర్శించారు. సాదారణ సమావేశంలో పాల్గొన్నారు. పేదలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదికార పార్టీ నాయకుల నుండి ఒత్తిడి బెదిరింపులు వస్తున్నాయని పేదలు తెలిపారని అన్నారు. చేతనైతే ఇంటి పట్టాలు ఇప్పించాలే తప్ప పేదలను బెదిరించడం తగదని అన్నారు. పేదలకు జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామి మేరకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలాల ఇచ్చేవరకు పేదల పక్షన వ్యకాసం పోరాటం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, రామచంద్ర, లక్ష్మి నారాయణ, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ సభ్యులు చందు, సధాశివరెడ్డి, రహంతుల్లా,నరసింహ,మణి స్వామి, వేణు రాయల్, నాగరాజు,యస్మిన్ తాజ్, అలివేలమ్మ పాల్గొన్నారు.

టపాకాయల దుకాణాల వద్ద జాగ్రత్తలు పాటించండి...

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో లైసెన్స్ కలిగిన టపాకాయల వ్యాపారులు నియమ నిబంధనలో తప్పనిసరిగా పాటించాలని, సిఐ రాగిరి రామయ్య.ఎస్సై సురేష్ బాబు తెలిపారు. దుకాణాల వద్ద తగిన జాగ్రత్తలు పాటించాలని అక్కడ నీళ్లు ఇసుకను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే ఇంటి వద్ద ప్రజలు టపాకాయలు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తమ పిల్లలతో దగ్గరుండి కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని వారు తెలిపారు.

ఖాద్రీశుని దర్శనానికి బారులు..

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలో భక్త ప్రహ్లాద సమేతంగా వెలసిన శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. రెండవ శనివారం ధన త్రయోదశి, ధన్వంతరి జయంతి, వారంతపు సెలవు కావడంతో తెల్లవారుజాము నుండి భక్తుల రద్దీ నెలకొంది. ఇంటి ఇలవేల్పును కొలిచేందుకు కర్నాటక రాష్ట్రం నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో తిరుమాడ వీధులు నిండిపోయాయి. అతి శీఘ్రదర్శనం, ప్రత్యేక దర్శనము, ఉచిత దర్శన క్యూలైన్లు ఏర్పాటు చేశారు.

సువర్ణ ముఖి కాల్వను బలహీనపరస్తున్న కర్ణాటక వాసులు

విశాలాంధ్ర-అగళి: అగళి చెరువుకు నీరందించే సువర్ణముఖి కాల్వగట్టును కర్ణాటక రైతులు బలహీన పరస్తున్నారని, దీనిని వెంటనే అరికట్టాలని జడ్పిటిసి ఉమేష్ డిమాండ్ చేశారు. కర్ణాటక సరిహద్దు హెూసహళ్లి దగ్గర కాలువగట్టు మట్టిని సగానికి పైగా తొలగించరాని దీంతో వర్షాలు పడితే వర్షాపు నీళ్ల కాలువ కొట్టుకుపోతుందని నీళ్లు అగళి చెరువుకు చేరవన్నారు. వెంటనే అధికారులు సదరు ప్రాంతాన్ని పరిశీ లించి గట్టు నుంచి తొలగించిన మట్టిని మళ్లీ గట్టుకు వేసి బలపరచాలని విన్నవించారు. శనివారం కర్ణాటక ప్రాంతం హెూసహళ్లి దగ్గర అక్రమంగా తవ్విన కాలువ గట్టును ఆయన పరిశీలించారు. అధికారులు ప్రజాప్రతినిధులు మేల్కొని కాలువ గట్టుకు మారమ్మత్తు చేయాలని డిమాండ్ చేశారు. అగళి చెరువుకు కర్ణాటక ప్రాంతం పైభాగం నుంచి వర్షాపు నీరు వస్తాయి. ప్రతిఏటా ఏదోవిదంగా చెరువుకు నీరు రాకుండా కర్ణాటక రైతులు అడ్డుతగులుతున్నారు. ఏపీ, కర్ణాటక అధికారులు సంయుక్తంగా సమన్వయంతో శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు.

టీకాలు వేయించుకోండి..

విశాలాంధ్ర- పుట్టపర్తి: వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని జిల్లా వైద్యాధికారి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కప్పల బండ గ్రామంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని, ఆయుష్మాన్ భారత్‌కింద జరుగుతున్న హెల్త్‌మేళాను జిల్లా వైద్యాధికారి కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పిల్లలకు వేస్తున్న టీకాలు, బాలింతలు, గర్భిణులు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంచు కోవాలని, వ్యక్తిగత శుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందన్నారు. డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండ ఉండాలని అవగాహన కల్పించి, దోమ పుట్ట కూడదు,. కుట్టకూడదు, చిన్నదోమ పెను ప్రమాదం అన్నారు. దోమతెరలు వాడాలని, దోమకాటు పెను ప్రమాదమని, నీటి నిల్వలు దోమలకు ఆవాసాలు, వేపాకు పొగ దోమలుకు సెగ అన్నారు. మలేరియా, డెంగీని దూరం పెట్టాలన్నారు, ఆరోగ్యంగా ఉండి సంతోషకరమైన జీవనం గడపాల న్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ నగేష్, సూపర్‌వైజర్ వెంకట రమణ ఎంఎల్ హెచ్‌పి అపర్ణ. ఏఎన్ఎం ప్రమీల, ఆశ కార్యక ర్తలు, జ్యోతి పాల్గొన్నారు.

మడకశిర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

మాజీ ఎమ్మెల్యే సుధాకర్ వెల్లడి

విశాలాంధ్ర-గుడిబండ: రోళ్ల మండలంలోని హులి కుంట, పిలగుండ్లు, గ్రామపంచాయతీలో గల నాసేపల్లి, నాసేపల్లి గొల్ల హట్టి, జి.బి.హళ్లి, వన్నార్లపల్లి, హులి కుంట, దొమ్మరహట్టి, శివ బాలయోగి నగర్, పిల్ల గుండ్ల గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్ ఆధ్వర్యంలో ప్రజల ఆశీస్సులు కోసం ముందడుగు కార్యక్రమం నిర్వహించారు. త్వరలోనే రఘువీర్ రెడ్డి అన్ని గ్రామాలను సందర్శిస్తారని ప్రజల్లో ఆయనపై ఉన్న అభిమానం ఎనలేనిదని, మడకశిరను అన్ని విధాలా అభివృద్ధి చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవబోతున్నారని రాష్ట్రానికి ప్రత్యేక హెూదా మన అందరి ప్రియతమ నాయకుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డి కేంద్ర నాయకులతో చర్చించి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధిస్తారని తెలిపారు.

మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలి

విశాలాంధ్ర-ఎన్‌పి కుంట: రాష్ట్రానికి మరో మారు మళ్ళీ మాకు జగనన్నే ముఖ్యమంత్రిగా కావాలని, వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రి గా చేసుకోవాల్సిన సమయం వచ్చిందని మండల వైసీపీ కన్వీనర్ కొత్త రంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ రాము అధ్యక్షతన వైకాపా చెందిన ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. నంబుల పూలకుంట గ్రామ సచివాలయం- 1లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి.. పల్లెకు పోదాం కార్యక్రమాలను ఈ నెల 14 మంచి మండలంలో ప్రారంభిస్తున్నామని, 14 న మొదటగా నంబుల పూలకుంట 1 సచివాలయం పరిధిలో నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాము, ఎంపీటీసీలు రంగారెడ్డి ,తిమ్మారెడ్డి ,ఆర్ బి కే చైర్మన్ ఆదినారాయణ రెడ్డి, వైకాపా నాయకులు గోవింద నాయక్, షామీర్ భాష, శ్రీరాములు, చెన్నకృష్ణారెడ్డి, సోమిరెడ్డి, వెంకటనారాయణ రెడ్డి లక్ష్మిరెడ్డి, గూటిబైలు కేశవ పాల్గొన్నారు.

అరుణాచల గిరి ప్రదర్శన సద్వినియోగం చేసుకోండి..

ఆర్టీసీ డిప్యూటీ సూపరింటెంట్ వెంకటేశులు

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 27వ తేదీన కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తాదులకు అరుణాచల గిరి ప్రదర్శన, కాణిపాకం గోల్డెన్ టెంపుల్ కంచి దర్శన నిమిత్తం ధర్మవరం ఆర్టీసీ డిపో నుండి ఈనెల 26వ తేదీ ఉదయం 5 గంటలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని డిపో డిప్యూటీ సూపర్డెంట్ వెంకటేశులు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఈ పుణ్యక్షేత్రాలకు వెళ్లడానికి, రావడానికి రూ.1,600 చార్జీ అవుతుందని తెలిపారు. ఆసక్తిగల భక్తులు ఆన్‌లైన్‌లో కానీ, రిజర్వేషన్ సెంటర్లో గానీ టికెట్ రిజర్వు చేయించుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆర్టీసీ సంస్థ వారు అరుణాచలేశ్వరుని దర్శించుకుని అవకాశం కల్పించారని తెలిపారు. ఆర్టీసీ సంస్థ ఆదాయానికి భక్తులు సహకరించాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్‌నెంబర్ 7382860947, 7382860418 లకు సంప్రదించాలని తెలిపారు.

భిక్షాటనతో తెలుగు యువత నిరసన

- జాబ్ క్యాలెండర్ పేరిట నిరుద్యోగులకు మొండిచేయి చూపారని ఆగ్రహం

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల శ్రీరామ్ సూచనలు మేరకు శనివారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ అని మాయమాటలు చెప్పి, నిరుద్యోగులను మోసం చేసిన సందర్భంగా నిరసనగా భిక్షాటన కార్యక్రమాన్ని తెలుగు యువత అధికార ప్రతినిధి విజయ్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల హామీలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ అమలు చేస్తానని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీగా ఇచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటినా కూడా నిరుద్యోగులను దగా చేశారని మండిపడ్డారు. ఎన్నికల్లో నిరుద్యోగులకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, వారి జీవితాలతో ముఖ్యమంత్రి ఆటలాడటం దారుణం అన్నారు. ఒకే ఒక్క అవకాశం ఇమ్మని ప్రజలను కోరడం, ఆ ప్రజలు నమ్మి గెలిపించిన తర్వాత, అన్యాయం జరిగిందని ప్రజలు వాపోతున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ వదలలేని జగన్మోహన్‌రెడ్డి పాలన, చేతకాని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, వైఎస్ఆర్సిపి ప్రభుత్వంకు వచ్చే ఎన్నికల్లో యువతతో పాటు ప్రజలు కూడా బుద్ధిచెప్పే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, రాష్ట్ర కార్యదర్శి నరేష్, సత్యసాయి జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తిరుమలేష్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి గంగాధర్, శ్రీనివాస్‌రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇర్షాద్, నియోజకవర్గం అధికార ప్రతినిధి సుధాకర్ నాయుడు, తెలుగు యువత కార్యదర్శి యుగంధర్, బీసీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అనిల్, ఉపాధ్యక్షులు హరి, దుర్గా నగర్ ఆది, చిన్న, తెలుగు యువత నాయకులు రాజు, కాటమయ్య, నరేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ విద్యానికేతన్‌లో కుతూహలంగా దీపావళి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్‌లో ఆదివారం నిర్వహించబోయే దీపావళి పండుగను పురస్కరించుకొని కరెస్పాండెంట్ నిర్మల జయచంద్రరెడ్డి విద్యార్థుల నడుమ పండుగను కుతూహలంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులందరూ కూడా సాంప్రదాయ దుస్తుల్లో ముచ్చటగొలిపారు. అనంతరం నిర్మల జయచంద్రారెడ్డి మాట్లాడుతూ చీకటిని పారదోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని విద్యార్థులకు వివరించారు. ఈ దీపావళి పండుగ పిల్లలకు పెద్దలకు చాలా ఇష్టమైన పండుగ అని తెలిపారు. తదుపరి టపాసులు కాల్చేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను కూడా వివరించారు. పాఠశాల ఆవరణమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు కూడా దీపాలని వెలిగించి, టపాసులను కాల్చారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు రామిరెడ్డి, డైరెక్టర్లు సూర్యప్రకాశ్ రెడ్డి, పద్మ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శని త్రయోదశి పూజా వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సాయి నగర్‌లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో శనివారం త్రయోదశి సందర్భంగా ఘనంగా త్రయోదశి పూజా వేడుకలను షిరిడీ సాయిబాబా సేవా సమితి అధ్యక్షులు సూర్య ప్రకాష్, కమిటీ సభ్యులు వీరనారాయణ, సూర్యనారా యణ, టిసి. నారాయణ రెడ్డి, హేమంత్‌ల ఆధ్వర్యంలో 60 మంది దంపతులచే సామూహిక పూజలు, సామూహిక హెూమాలు అర్చకులు తివారి, రామాంజనేయ ఆచారి, తిరుపాల్, రాహుల్ ఘనంగా నిర్వహించారు. నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, తదుపరి తైలాభిషేకం, పంచామృతా భిషేకం, అనంతరం శాంతి, గణపతి, నవగ్రహ, రుద్ర, శని అష్టోత్తర హెూమాలను వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు నిర్వహించారు. ప్రతి సంవత్సరం మా దేవాలయంలో అతి ముఖ్యమైన శని త్రయోదశి సందర్భంగా ఈ కార్యక్రమ వేడుకలు నిర్వహించడం, మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని కమిటీ సభ్యులు తెలిపారు. తదుపరి 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. కార్యక్రమం దాదాపు మూడు గంటలపాటు అర్చకులు, కమిటీ వారు నిర్వహించారు.

త్రో బాల్ క్రీడలో జిల్లా స్థాయిలో మెరిసిన యశోద పాఠశాల ఆణిముత్యాలు..

-ప్రిన్సిపాల్ అనూప్..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని యశోద కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ఈనెల 10వ తేదీన అనంతపురంలోని న్యూటన్ బాయ్స్ హైస్కూల్లో జరిగిన త్రో బాల్ అండర్-17, అండర్-14 పోటీలలో ప్రతిభ కనబరచి, జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ అనుప్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అండర్-17లో తన్మయశ్రీ చరణ్, అండర్- 14 లో హేమశ్రీ, శ్రీ వైష్ణవి, రఘుచందు, ప్రణయ్ ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఎంపికైన ఈ విద్యార్థులు అనంతపురం జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. తదుపరి ప్రిన్సిపాల్ అనూప్ తో పాటు డైరెక్టర్ పృథ్వీరాజ్, వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, తోటి విద్యార్థులు, ఎంపికైన విద్యార్థులకు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 12, నవంబర్ 2023

కొండాపురంలో దోమల స్వైరవిహారం

- కనబడని ఫాగింగ్ చర్యలు..
- పడకేసిన పారిశుధ్యం
- చోద్యం చూస్తున్న ఆరోగ్యాధికారులు

విశాలాంధ్ర-పామిడి : పామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని పి.కొండాపురం గ్రామంలో దోమలు బెడద తారా స్థాయికి చేరింది. దీంతో ఆ ప్రాంతంలో నివసించే ప్రజలకు డెంగు మలేరియా టైఫాయిడ్ తదితర రోగాల బారినపడి ప్రాణాలు అరచేతిలో పట్టుకొని భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామంలో రోడ్లు, మురుగు కాల్వలు శిథిలావస్థలో ఉండడంతో చిన్నపాటి వర్షానికే మురుగు కాల్వలు పొంగి మురుగు నీరంతా రోడ్లపై చేరుతోంది. ఈ మురుగునీరు ఈగలు, దోమలు ఇతర కీటకాలకు ఆవాసంగా మారాయి. విషజ్వరాలతో జనం మంచానపడుతున్నారు. ఆ క్రమంలోనే స్థానిక ఎస్సీ కాలనీలో గత కొన్ని నెలల నుంచి మురుగు నీరు సీసీ రోడ్లపై పారుతున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయితీ అధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న రోడ్లు,మురుగు కాల్వలు మరమ్మతులు చేయించి ఫాగింగ్ తోపాటు బ్లీచింగ్ పౌడర్, దోమల మందు స్ప్రే చేయించాలని గ్రామంలో పచ్చదనంతో పాటు ఆరోగ్య కరమైన వాతావరణం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

పేదల కన్నీళ్లు తుడిచే చిరు ప్రయత్నమే వైఎస్సార్ బీమా

- మృతి చెందిన వాలంటీర్ కుటుంబానికి ఆర్థిక సాయం పంపిణీ

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలంలోని వానవోలు తండా పంచాయతీలోని గుంటిపల్లి తాండ గ్రామంలో వాలంటీర్‌గా పనిచేసే కే.రమేష్ నాయక్ ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారు జామున మరణించాడు. వాలంటీర్ రమేష్‌నాయక్‌కి భార్య, ఇద్దరు ఆడపిల్లలు సంతానం.. కడు పేదరికంలో ఉన్న రమేష్‌నాయక్ కుటుంబం వాలంటీర్‌గా పని చేస్తూ, కుటుంబపోషణ కోసం కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే వారు, రమేష్‌నాయక్ అకాలమరణం ఆ కుటుంబాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది, ఇతను వైఎస్ఆర్ బీమా సహజ మరణం కింద అర్హులు... శోకంలో కొట్టు మిట్టాడుతున్న కుటుంబానికి వైయస్సార్ బీమా సహజ మరణం కింద లక్ష రూపాయల ఆర్థిక భరోసాను కలిగించింది, ఇందులో భాగంగా వైయస్సార్ బీమా తక్షణసాయం కింద రూ.10 వేల రూపాయలను వానవోలు ఉప సర్పంచ్ బుల్లెట్ బాబు, వానవోలు సింగిల్ విండో అధ్యక్షులు రాజేంద్రప్రసామి, వానవోలు మరియు వానవోలు తాండ సర్పంచ్‌లు శ్రీరాములు మరియు పార్వతి రమణా నాయక్, వెంకటేష్ నాయక్ చేతుల మీదుగా సచివాలయ సిబ్బందితో కలిసి అందివ్వడం జరిగింది, అక్కడి పరిస్థితుల్ని, కుటుంబ స్థితిగతుల్ని చూసి చలించిల్లపోయిన పెద్దలు, నాయకులు ఆ కుటుంబానికి ఆర్థికంగా కొంత భరోసా ఇవ్వాలని సంకల్పించి, వానవోలు ఉప సర్పంచ్ బుల్లెట్ బాబు, సింగిల్ విండో అధ్యక్షులు రాజేంద్రప్ప స్వామి తమ వంతు సాయంగా వారికి ఆర్థికంగా సహాయం చేసి... అవకాశం ఉన్నంతవరకు అన్ని రకాలుగా కుటుంబాన్ని ఆదుకుంటామని వారికి ధైర్యం చెప్పారు. వానవోలు తాండ సచివాలయ సిబ్బంది, వానవోలు మరియు వానవోలు తాండ వాలంటీర్స్ భౌతిక కాయాన్ని సందర్శించి తమ ప్రగాఢ సానుభూతిని రమేష్ నాయక్ కుటుంబానికి తెలిపారు.

బలహీన వర్గాలకు సంక్షేమం బహుదూరం..

తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు

విశాలాంధ్ర-రామగిరి: వైసిపి ప్రభుత్వంలో బలహీన వర్గాల సంక్షేమం బహు దూరమని తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్ నాయుడు అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ నసనకోట గ్రామంలో శనివారం బాబు షిరిడి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోపై ఇంటింటికీ తిరిగి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. వైసిపి పాలనంతా అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ప్రజాసంపదను దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రశ్నిస్తే దాడులు అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బాబును అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని, సీఎం జగన్ ను ఇంటికి పంపుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్ షణ్ముఖ కాంతస్వామి, గురుస్వామి, గిరీష్, నరేంద్ర, రాకేష పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తేనే రాష్ట్ర మనుగడ

- మాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్
- హులికుంట పంచాయతీ గ్రామాల్లో కాంగ్రెస్ ముందడుగు
- రానున్న ఎన్నికల్లో అందరూ కాంగ్రెస్‌కు అండగా నిలవాలని వినతి

విశాలాంధ్ర-రొళ్ల: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మడకశిర నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని అభివృద్ధి పరిచిన కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తేనే రాష్ట్రానికి మనుగడ ఉంటుందని సత్యసాయి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్ తెలిపారు. హులికుంట పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ ముందడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు మాజీ మంత్రి మాజీ ఏపీపీసిసి అధ్యక్షుడు సిడబ్ల్యూసి సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు మండలంలో ప్రజల ఆశీస్సుల కోసం కాంగ్రెస్ ముందడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పార్టీ నాయకులతో కలిసి జి.బిహళ్లి కే.గొల్లహట్టి దొమ్మరహట్టి హులికుంట వన్నారహళ్లి నసేపల్లి పలు గ్రామాల్లో ప్రజల ఆశీస్సుల కోసం ముందడుగు కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి ప్రజలను పలుకరించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రతిఒక్కరూ అండగా నిలవాలని అభ్యర్థించారు. నీలకంఠాపురం ఎన్.రఘువీరారెడ్డి నేతృత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికీ వివరించారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం ఇస్తామని మహిళలు యువకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు భరోసా కల్పించారు. త్వరలోనే రఘువీరారెడ్డి అన్ని గ్రామాల్లో పర్యటిస్తారని వారికి సంపూర్ణ మద్దతు తెలిపాలని ప్రజలను కోరనున్నట్లు తెలిపారు అందుకోసమే ప్రజల ఆశీస్సుల కోసం ముందడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని మాజీ ఎమ్మెల్యే సుధాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్.గౌడప్ప, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు అన్వర్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు డి.ర్ జ్యోతి, మాజీ సర్పంచ్ నాగరాజు, నాయకులు పాండురంగారెడ్డి, జగన్నాథ్, మడకశిర బాబు ప్రసాద్, గంగారామ్, రంగారెడ్డి, సతీష్, లాయర్ శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రకాష్, గంగప్ప, హనుమంతరాయప్ప, బ్యాడగేరి పరమేష్, దొమ్మరహట్టి, రామప్ప, కరియప్ప, ముద్దప్ప, నరసప్ప పాల్గొన్నారు.

దీపావళిని వినూత్నంగా జరుపుకున్న అనంతపురం ఎస్పీ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ వినూత్నంగా ఆలోచించారు. మురికివాడల్లో ఉన్న మున్సిపల్ ప్రాథమిక పాఠశాల పిల్లలతో దీపావళి పర్వదినం జరుపుకున్నారు. అనంతపురంలోని ఎన్టీఆర్ కాలనీలోని షికారి పిల్లలను తన ఛేంబర్‌కు రప్పించారు. 1వ తరగతి నుండీ 5వ తరగతి వరకు చదువుతున్న 60 మంది పిల్లలతో ఎస్పీ ముచ్చటించారు. కాసేపు వారితో మాట్లాడారు. బాగా ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఏ విభాగం అధికారుల వతారంటూ అడిగి తెలుసుకున్నారు.

వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపనకు విరాళం..

- వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుడు బండి క్రిష్టప్ప దాతృత్వం

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప విరాళం వితరణ చేశారు. శనివారం ఆయన తన సతీమణి సరస్వతి, కుటుంబ సభ్యులు భారతి, హరీష్‌కుమార్, వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులతో కలిసి ఆ సేవా సమితి తరపున మహర్షి విగ్రహ ప్రతిష్టాపనకు చేయూతనందించారు. వివరాల్లోకి వెళితే కడప జిల్లా సింహాద్రిపురం మండలం హేమకుంట్ల గ్రామంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన విషయమై రేనేటి శ్రీనివాసులు అధ్యక్షుల వారి స్వగృహంలో కలుసుకొని వివరించారు. అందుకు సమ్మతించిన ఆయన ఆ సంక్షేమ సేవా సమితి సభ్యులతో చర్చించి విరాళం కోసం వచ్చిన ఆ వాల్మీకి సోదరుడికి రూ. 10,100 లు విరాళం అందించి ఆ సేవా సమితి అధ్యక్షులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ నేపథ్యంలో విరాళం అందుకున్న రెనేటి మాట్లాడుతూ మీ సేవా సమితి తరపున మేము ప్రతిష్టించే విగ్రహంకు విరాళం అందించినందుకు ధన్యవాదములు తెలిపారు. సహాయం అందించే గుణం కొందరికే ఉంటుందని ఆ కొందరిలో మీరొక్కరని తాము అడిగిన తక్షణమే కాదనకుండా మీరు కష్టపడి సంపాదించిన సొమ్ములో విరాళ అందించి దాతగా పేరుగాంచడం అభినందనీయమని ఆయన కొనియాడారు. కుల మత రాజకీయ పార్టీల కతీతంగా అన్ని సామాజిక వర్గాల వారు సహాయం ఆశించి మీ వద్దకు వస్తే లేదనకుండా వారు కోరిన విరాళం అందిస్తూ మీ ఔన్నత్యాన్ని చాటుకుంటున్నారని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి.సిద్దప్ప, ఉపాధ్యక్షుడు మనకన్న, కోశాధికారి బండి చంద్రశేఖర్, ఉప కోశాధికారి పై తోట రఘు,మీడియా సలహాదారులు బోయపాటి ప్రకాష్, సభ్యులు సత్తి, సిద్దలింగప్ప, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

జిల్లావాసులకు ఎస్పీ దీపావళి శుభాకాంక్షలు



విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా ప్రజలకు, జిల్లా పోలీసు సిబ్బందికి ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి.. చీకట్లను పారదోలి ప్రజల జీవితాల్లో మరిన్ని కాంతులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాను సరైన జాగ్రత్తలతో కాల్చాలని.. పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

సత్యసాయి జిల్లా అదనపు జడ్జికి ఘన సన్మానం

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా రొద్దం గ్రామానికి చెందిన ఒంగోలు జిల్లా అదనపు జడ్జి ఎమ్మె సోమశేఖర్ ను కొత్తచెరువు తలమర్ల రామిరెడ్డి, పెనుగొండ ఆదినారాయణ రెడ్డి, గుడిబండ కోంకల్ రాజ్ కుమార్, గ్రామానికి చెందిన నాగభూషణప్ప, గోవిందు, ముల్బర్ ఖాన్ పూలమాలలతో జిల్లా అదనపు జడ్జిని ఆయన స్వగృహంలోఘనంగా సన్మానించారు. వారి సందర్భంగా మాట్లాడుతూ పెనుగొండ సబ్ కోర్ట్ లో లాయర్గా విధులు నిర్వహిస్తున్న తరుణంలో పేద ప్రజల పట్ల ఆయన చేసిన సేవలను కొనియాడారు.

తుమ్మల కొండపై వెలసిన వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు..

విశాలాంధ్ర-అమడగూరు: తిరుమల అమావాస్య ఒక్కపొద్దుల సందర్భంగా మండల పరిధిలోని తుమ్మల కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి దర్శనానికి మండలంలోని ప్రజలు గ్రామాల నుంచి కాలినడకన కొండపైకి వెళ్లి భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కొత్తపేట గ్రామానికి చెందిన మోహన సహకారంతో ఏర్పాటు చేశారు.నాలుగు శనివారాలు భక్తుల కోసం అన్నదానం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శరత్ కుమార్ రెడ్డి, రామాంజినేయులు, గోపిసెట్టి శ్రీనివాసులు, మెకల చలపతి, రామచంద్ర, కొట్టి కిషోర్ ఈశ్వరయ్య, నరళ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో ఇళ్లు దగ్ధం

విశాలాంధ్ర- తాడిపత్రి: పట్టణంలోని విజయనగర్ కాలనీలో శనివారం విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధమైంది. కాలనీలో రజక వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న యల్లప్ప గృహంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇంట్లో ఉన్న బట్టలన్నీ కాలి పోయాయి. వీటి విలువ రూ.70 వేలు ఉంటుందని బాధితుడు యల్లప్ప చెప్పారు. ఈ ఘటనతో తాను రజక వృత్తి కొనసాగించడానికి ఆర్థికంగా ఇబ్బంది అవుతుందని, తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర- ముదిగుబ్బ:

ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ముదిగుబ్బలోని 14వ వార్డ్ లో బాబు షూరిటీ - భవిష్యత్తు గారంటీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ ప్రవేశపెట్టిన మినీమేని ఫెస్టోలోని సూపర్ - సిక్స్ పథకాలైన మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటి ఇంటికీ మంచి నీటి కుళాయి, బిసి రక్షణ చట్టం, పేదవారి ఆదాయాన్ని రెట్టింపు చేయడం, టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరిం చారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్,యు నిట్ ఇంచార్జ్ రామాంజినేయులు, బూత్ ఇంచార్జ్ వేలూరు జయచంద్ర, చిన్నపుల్లప్ప, శ్రీరాములు పాల్గొన్నారు.

నాలుగున్నర సంవత్సరాలుగా ఏపీకివైసీపీ చేసిందేమీ లేదు..

విశాలాంధ్ర-రాప్తాడు: నాలుగున్నర ఏళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రానికి ప్రజలకు చేసిందేమీ లేదని టిడిపి మండల కన్వీనర్ పంపుకొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు అన్నారు. శనివారం బొమ్మేపర్తి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ సీఎం టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి అర్హులైన వారికి కలిగే లబ్ధిగురించి ప్రజలకు వివరించారు. ఎలాంటి అవినీతి అక్రమాలు చేయకపోయినా చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపించి టిడిపిని ఇబ్బందులకు గురిచేయాలని చూశారన్నారు. మరోసారి ఏపీకి చంద్రబాబు సీఎం అయితేనే మనందరి భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించి జగన్‌ను ఇంటికి పంపించి.. టిడిపిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గంగలకుంట కిష్ట, ఇంద్ర, విశ్వనాథరెడ్డి, రాజశేఖర్ రెడ్డి శ్రీనివాసులు, తిరుపతిరెడ్డి ప్రభాకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

దొమ్మరహట్టి అంబేద్కర్ గురుకుల పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర-రొళ్ల : రొళ్ల మండలంలోని దొమ్మరహట్టి దగ్గర ఉన్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కో ఆర్డినేటర్ మురళీకృష్ణ శనివారం తనిఖీ చేశారు. తనిఖీలో విద్యార్థుల కీ పర్ఫామెన్స్ ఇండికేటర్‌ను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలతో పాటు భోజనాల ఏర్పాట్లు బాగున్నాయని ప్రసంశించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని విద్యాభివృద్ధిని బృందం ఉపాధ్యాయులచే పరిశీలన చేశారు. పాఠశాలలో 480 మంది విద్యార్థులు ఉండాలి. కాగా ప్రస్తుతం పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగ్గా ఉండటంతో 570 మంది విద్యార్థులు వరకు ఉన్నట్లు ప్రిన్సిపాల్ మైలా రప్ప తెలిపారు. డీసీఓ వెంట ఉపాధ్యాయుల బృందం ఉంది.

పి.వి.యస్ పాఠశాలలో ముందస్తు దీపావళి సంబరాలు

విశాలాంధ్ర-ముదిగుబ్బ : మండల కేంద్రంలోని ముదిగుబ్బ పీవీఎస్ పాఠశాలలో విద్యార్థులకు దీపావళి పండుగ గురించి తెలియజేయడానికి, విద్యార్థులతో సత్యభామ శ్రీకృష్ణుని వేషధారణలు ధరించి దీపాలు వెలిగించి, నరకాసున్ని దిష్టిబొమ్మను దగ్ధం చేసి, పండుగ గొప్పతనాన్ని వివరించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు చేసుకుంటూ దీపావళి చేసుకుంటామని తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ ఈ పండగ చెడుపై మంచి గెలిచిందని, తెలియజేయడానికి జరుపుకుంటామని తెలియజేసి ప్రతి పండుగ విశిష్టతను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.